నర్సంపేటలో భారీ వర్షం

మార్కెట్‌లో తడిసిన మక్కలు.. రైతులకు తీవ్ర నష్టం

నర్సంపేటలో కురుస్తున్న భారీ వర్షం

నర్సంపేట రూరల్, అక్టోబర్ 20: నర్సంపేట పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉదయం వేసవి తలపించేలా ఎండ కొట్టింది. ఈ క్రమంలో వాతావరణంలో అనూహ్య మార్పులు ఏర్పడి ఒక్కసారిగా భారీ వర్షం కురిసిం ది. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రైతులు ఆరబోసిన మక్కల తడిసిపోయాయి. నర్సంపేట-మల్లంపల్లి ప్రధాన రహదారిలోని ముత్తోజిపేట, ఆకులతండా, ఇటుకాలపల్లి, నర్సింగాపురంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఆరబోసిన మక్కలు తడిసిముద్దయ్యాయి.

ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 20: ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం దేశాయిపేట సీకేఎం కాలేజీ గ్రౌండ్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింత సారంగపాణి, ప్రధాన కార్యదర్శిగా తాటిపర్తి రఘునాథరావు, కోశాధికారిగా కడారి భద్రయ్య, గౌరవ అధ్యక్షులుగా చీర్ల మల్లారెడ్డి, కంకనాల మల్లారెడ్డి, కానుగంటి అశోక్, సోల రవి, దేశబత్తుల రమేశ్‌బాబు, గౌరవ సలహాదారులుగా గోనె సుదర్శన్‌రెడ్డి, చీర్ల శ్రీనివాసరెడ్డి, చింతం మధుసూదన్, అనంతుల కుమారస్వామి, లింగంపల్లి చందర్‌రావు, ఉపాధ్యక్షులుగా సూరం ప్రభాకర్‌రెడ్డి, ఎర్రం ప్రభాకర్, నూనె వేణుప్రసాద్, గువ్వల జంపయ్య, సంయుక్త కార్యర్శులుగా కొత్త నగేశ్, శ్రీరాముల యాదగిరి, పర్శబోయిన గజేందర్, పత్తిపాక శోభన్, తౌటి సమ్మయ్య, ఆర్గనైజర్లుగా కూరకుల రాజు, చీర్ల నర్సింహారెడ్డి, జూలూరి చిరు, ఆడిటర్లుగా బోడకుంట గణేశ్, కుమ్మరి రాజు, వి.నర్సింహచారి, కొత్తవాడ రమేశ్ ఎన్నికయ్యారు.

'ఉద్యమ బంధు'ను ప్రకటించాలి

తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతిరెడ్డి

సమావేశంలో పాల్గొన్న జ్యోతిరెడ్డి

వర్ధన్నపేట, అక్టోబర్ 20: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న వారిని ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమబంధు పథకాన్ని ప్రకటించాలని తెలంలగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతిరెడ్డి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆదివారం జరిగిన ఉద్యమకారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా హామీలను అమలు చేయాలని కోరారు. ప్రధానంగా 250 గజాల ఇంటి స్థలం, ప్రతి నెల రూ. 25 వేల పింఛన్ అందించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సాంబశివరావు, రజినీకాంత్, నల్ల వంటలక్క, చిలువేరు రమేశ్, వేణు, అన్వర్, శ్రీనివాస్, సారంగపాణి, ప్రవీణ్, లక్ష్మణ్, శ్రీధర్, వెంకటరమణ, కేదారి, భిక్షపతి, రాజు, చెన్నయ్య, రాజశేఖర్, మధు, సాగర్, సంతోష్, ఏకాంబ్రం, ఎల్లస్వామి పాల్గొన్నారు.

పంట ఉత్పత్తుల విక్రయాలపై అవగాహన

నెక్కొండ, అక్టోబర్ 20: రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకునే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండలంలోని సూరిపల్లి, చిన్నకోర్పోలు, అప్పల్‌రావుపేట, వెంకటాపురం, అలంకానిపేట, పనికరలో ఆదివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. పత్తి, ధాన్యం విక్రయించినప్పుడు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అప్పుడే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభిస్తుందని ఏవో నాగరాజు ఆధ్వర్యంలో అన్నారు.

నత్తనడకన ఎల్ఆర్ఎస్

- కేవలం 1500 దరఖాస్తుల పరిశీలన
- ప్రత్యేక బృందాల మధ్య సమన్వయ లోపం
- పెండింగ్‌లో మరో 85 వేలు
- ఎదురుచూస్తున్న దరఖాస్తుదారులు

వరంగల్, అక్టోబర్ 20 : గ్రేటర్ కార్పొరేషన్‌లో ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం) దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ నత్తనడక సాగుతోంది. స్థలాల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ప్రకటన చేసిన ప్పటి నుంచి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులు ఎదురు చూస్తున్నారు. గ్రేటర్‌లో సుమారు 90వేల దరఖాస్తులు ఉండగా, అందులో కేవలం 1500 దరఖాస్తులను మాత్రమే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అవి కూడా వివిధ దశల్లో ఉన్నాయి. పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించి ప్రొసీడింగ్‌లు తీసుకున్న వారు కేవలం 20 మంది మాత్రమే ఉండడం గమనార్హం. కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 90 వేల దరఖాస్తులను పరిశీలించి క్రమబద్ధీకరణకు క్లియరెన్స్ ఇచ్చేందుకు 12 బృందాలను ఏర్పాటు చేశారు. కార్పొరేషన్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలకు చెందిన అధికారులను సభ్యులుగా నియమించారు. వీరి మధ్య సమన్వయం లేక పోవడంతో దరఖాస్తుల పరిశీలన ముందుకు సాగడం లేదు.

1,500 దాటలేదు..

నెల రోజులుగా దాటుతున్నా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెరగలేదు. ఇప్పటి వరకు 1,500 దాట లేదని అధికారులే చెబుతున్నారు. 12 బృందాలను నియమించినా ఫలితం కనిపించడం లేదు. ఒక దరఖాస్తు లెవల్-2కు వెళ్లాలంటే టీం సభ్యులందరూ పరిశీలించి ఓకే చెప్పాలి. టీంలోని ఒక్క సభ్యుడు దరఖాస్తును పరిశీలించకున్నా అది లెవల్-2కు వెళ్లకుండా పెండింగ్‌లో ఉంటుంది. ఇలా ప్రత్యేక బృందాల్లో ఉన్న మూడు శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపంతో వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటున్నాయి. దీనికి తోడు యాప్‌లో అనేక సమస్యలు ఉండడంతో దరఖాస్తుల ప్రక్రియ ముందుకు సాగడం లేదు. దీంతో రాష్ట్రంలోనే వరంగల్ కార్పొరేషన్ ల్యాండ్ క్రమబద్ధీకరణ ప్రక్రియలో వెనుకబడి ఉంది.

ఇప్పట్లో పూర్తయ్యేనా ?

గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న సుమారు 85 వేల దరఖాస్తులు ఇప్పట్లో పూర్తయ్యేనా అనే అనుమానాలు కలుగుతున్నాయి. వేల సంఖ్యలో ఉన్న దరఖాస్తుల క్లియరెన్స్‌కు పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉంది. దరఖాస్తుల క్లియరెన్స్‌పై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. పరిస్థితులు ఇలానే ఉంటే దరఖాస్తుల క్లియరెన్స్‌కు సంవత్సరాలు పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

దరఖాస్తుదారుల ఎదురుచూపులు

స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న వారు ఎదురుచూస్తున్నారు. ఎప్పుడు అధికారులు వస్తారా? ఎప్పుడు క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలిస్తారా? అని నిరీక్షిస్తున్నారు. ప్రతి రోజు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికే నెల రోజులు గడిచినా తమకు ఫోన్ రాలేదని ఆందోళన చెందుతున్నారు.

నేడు తాగునీటి సరఫరా బంద్

వరంగల్, అక్టోబర్ 20 : వరంగల్-ఖమ్మం రోడ్డులోని వాల్‌మార్ట్ ప్రాంతంలో ప్రధాన పైప్‌లైన్ లీకేజీ మరమ్మతు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రామోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శివనగర్, ఆర్ఎస్ నగర్, ఎంఎస్ నగర్, చింతల్, మిల్స్‌కాలనీ, శాకరాశికుంట ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

కాశీబుగ్గ, అక్టోబర్ 20: క్రీడల్లో గెలుపోటములు సహజమని ఎనుమాముల సీఐ అల్లె రాఘవేందర్, కంప రవీందర్ అన్నారు. వరంగల్ 14వ డివిజన్‌లోని ఇన్‌ఫాంట్ జీసస్ స్కూల్ జరుగుతున్న 9వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల సాఫ్ట్‌బాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. నిజామాబాద్ జట్టు బంగారు పతాకం, మెదక్ జట్టు సిల్వర్ పతకం సాధించాయి. టోర్నమెంట్ బెస్ట్ క్యాచర్‌గా వరంగల్‌కు చెందిన ఎస్‌కే గుల్షన్‌కు లభించింది. కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ నవీన్‌కుమార్, శోభన్‌బాబు, వీరగోని రాజ్‌కుమార్, పూజారి అశోక్ బాబు, భీమగాని ముఖర్జీ, ప్రిన్సిపాల్ మరియమ్మ, లింగం కిరణ్, రాజేందర్, డాక్టర్ సాయిచరణ్, డాక్టర్ నవీన్, యాదగిరి పాల్గొన్నారు.

పతకం సాధించిన నిజామాబాద్ జట్టు

పాకాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

ఖానాపురం, అక్టోబర్ 20: పాకాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పాకాలలో చేపట్టనున్న అభివృద్ధి పనుల డీపీఆర్ కోసం ఏజెన్సీ బృందంతో కలిసి ఆదివారం ఆయన పాకాలను సందర్శించారు. పాకాల కట్ట, తూములు, అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. పాకాలను పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి అన్ని రకాల అనుకూల వాతావరణం ఉందని దొంతి అన్నారు. హైదరాబాద్ నగరానికి 180, వరంగల్‌కు 45 కిలో మీటర్ల దూరంలోనే పాకాల ఉండడంతో అభివృద్ధి చేస్తే పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. పాకాలతోపాటు గుండం శివాలయం గుండం సరస్సు, పార్కు, వ్యూ పాయింట్, జంతు ప్రదర్శనశాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంఏసీ వైస్ చైర్మన్ హరిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'ప్రభుత్వాల కుట్రలను భగ్నం చేస్తాం'

రాయపర్తి, అక్టోబర్ 20: అంబేద్కర్ ఆలోచనలకు భిన్నంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ఉన్న మాలలపై కుట్రలు పన్నుతూ రిజర్వేషన్ల పేరుతో దళితులను విడదీసేందుకు యత్నిస్తున్నాయని, వారి కుట్రలను ప్రజా క్షేత్రంలో భగ్నం చేసేందుకే ఈ నెల 25న రాష్ట్రస్థాయి మాలల మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నట్లు మండలాధ్యక్షుడు ఉబ్బాని సింహాద్రి తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లం రామ్‌కుమార్ సారథ్యంలో ఆదివారం మండలకేంద్రంలోని మాలల కమ్యూనిటీ హాల్ వద్ద మహా పాదయాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఉదయ్‌కుమార్, కముటం వీరస్వామి, ఉబ్బాని మధు, నవీన్, వెంకటేశం, ఉప్పలయ్య, బల్లెం యాదగిరి, చీపురు సారయ్య, సురేశ్, రాజు, యాకయ్య, మనోజ్, రాజేశ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

నేడు సీసీఐ కొనుగోళ్లు ప్రారంభం

కాశీబుగ్గ, అక్టోబర్ 20 : ఎనుమాముల మార్కెట్‌లో సోమవారం సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లను మంత్రి కొండా సురేఖ ప్రారంభించనున్నట్లు మార్కెట్ కార్యదర్శి పోలెపాక నిర్మల తెలిపారు. రైతులు వినియోగించుకోవాలని కోరారు.

సెల్‌ఫోన్ దొంగ పట్టివేత

కాశీబుగ్గ, అక్టోబర్ 20 : వరంగల్ లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌లో ఆదివారం సెల్‌ఫోన్ దొంగను పట్టుకున్నారు. వినియోగదారుల సెల్‌ఫోన్లను దొంగిలిస్తున్న క్రమంలో ఊరుగొండ రాజేశ్‌ను చిరువ్యాపారి పట్టుకుని, పోలీసులకు సమాచారం అందించగా అదుపులోకి తీసుకున్నారు. అలాగే, సెల్‌ఫోన్లు పోయినట్లు మరో ఇద్దరు వినియోగదారులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. మార్కెట్ రద్దీగా ఉంటున్నందున వినియోగదారులు, వ్యాపారులు జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు.

క్రెడిట్ కార్డుల అప్పు తీర్చలేక యువకుడి ఆత్మహత్య

ప్రసాద్(ఫైల్)

దుగ్గొండి, అక్టోబర్ 20: క్రెడిట్ కార్డుల అప్పు తీర్చలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని నాచినపల్లిలో జరిగింది. ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దార రాములు కుమారుడు ప్రసాద్(38) ఏడేళ్ల నుంచి హైదరాబాద్‌లో ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. ఈ నెల 10న దసరా పండుగకు ఇంటికి వచ్చాడు. తరచూ ఫోన్‌లో మాట్లాడుతూ బాధపడేవాడు. ఓరోజు తండ్రి ఎందుకు బాధపడుతున్నావని అడుగగా, తాను హైదరాబాద్‌లో పలు క్రెడిట్ కార్డుల నుంచి లోన్లు తీసుకున్నాని, తిరిగి కట్టకపోడంతో ఫోన్ చేస్తున్నారని చెప్పారు. ఈ నెల 19న ప్రసాద్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. వ్యవసాయ పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులకు ప్రసాద్ శవమై కనిపించాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

25 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

గీసుగొండ, అక్టోబర్ 20: కోనాయిమాకులలోని సంతోషిమాత పౌల్ట్రీ ఫాంలో అక్రమంగా నిల్వ చేసిన 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం తోపాటు బొడ్డుచింతలపల్లిలోని పందుల ఫాంలో 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆదివారం పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, సీఐ రంజిత్‌కుమార్ తెలిపారు. మండలంలోని లబ్ధిదారుల నుంచి పౌల్ట్రీ ఫాం, పందుల ఫాంల నిర్వాహకులైన చిట్టిరెడ్డి జీవన్ రెడ్డి, బాసాని శౌరిరెడ్డి థామస్‌రెడ్డి పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ కోళ్లు, పందులకు దాణాగా ఉపయోగిస్తున్నారనే పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసినట్లు తెలిపారు. రూ. 62,500 విలువైన 25 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

నాలుగు కిలోల గంజాయి పట్టివేత

గీసుగొండ, అక్టోబర్ 20: వరంగల్ 15వ డివిజన్ గొర్రెకుంట క్రాస్‌రోడ్‌లో ఆదివారం 4 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఎస్సై కుమార్ తెలిపారు. గొర్రెకుంట క్రాస్‌రోడ్‌లో సాయంత్రం పోలీసులు వాహన తనిఖీలు చేస్తుననారు. కీర్తినగర్ కాలనీకి చెందిన నాగుల విజయ్ ప్లాస్టిక్ కవర్‌తో ఉన్న ఓ సంచిని చేతిలో పట్టుకొని వెళ్తున్నాడు. అనుమానం వచ్చి తనిఖీ చేయగా 4 కిలోల గంజాయి లభించిందని, అతడిని స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. గంజాయి విలువ రూ. లక్ష ఉంటుందన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

'తొమ్మిది గ్రామాలను విలీనం చేయొద్దు'

నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 20: నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం, రాజపల్లి, రాములునాయక్‌తండా, మాదన్నపేట, నాగుర్లపల్లి, పర్శనాయక్‌తండా, ముత్తోజిపేట, రాజుపేట, మహేశ్వరం గ్రామాలను మున్సిపాలిటీలో ప్రభుత్వం విలీనం చేయొద్దని ముగుంపురం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు, నాయకులు మండ కార్తీక్‌గౌడ్, పెండ్యాల ప్రభాకర్, ఇస్లావత్ గోపి, చాపర్తి భిక్షపతి కోరారు. ఈ మేరకు ఆదివారం ముగ్దుంపురం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు. ఈ తొమ్మిది వ్యవసాయ ఆధారిత గ్రామాలేనని, 60 శాతం ప్రజలు కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోత రాజు కార్తీక్, చేరాల ప్రదీప్, వెంకన్న, మేకల రాజేందర్, శ్యామ్, కోల విక్రం, పైడిపల్లి అఖిల్, కోల తరుణ్, చాందావత్ లక్ష్మణ్, రమేశ్, రవీందర్, వీరస్వామి పాల్గొన్నారు.

రాజడి

బిల్లుల భారం తగ్గేదెలా?

క్రెడిట్ కార్డ్ బకాయిల చెల్లింపులకు దారులివీ..



క్రెడిట్ కార్డుల్ని సవ్యంగా వినియోగిస్తే వాటితో ఎన్నో లాభాలుంటాయి. ఆర్థిక పరిస్థితుల నిర్వహణలో వీటి పాత్ర ఎంతో ప్రభావవంతం. కానీ దురదృష్టవశాత్తూ చాలామంది ఈ క్రెడిట్ కార్డుల వాడకంతో మితిమీరిన ఖర్చుల వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ క్రమంలోనే బిల్లులను చెల్లించలేని దుస్థితికి చేరుకుంటున్నారు. అయితే భారమైన క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులకు కొన్ని మార్గాలున్నాయి. వాటిలో..

ఈఎంఐల్లోకి మార్చడం

చాలా క్రెడిట్ కార్డు సంస్థలు బకాయిలను ఈఎంఐల్లోకి మార్చుకునే సౌకర్యం వినియోగదారులకు ఇస్తున్నాయి. నిజానికి మెజారిటీ బ్యాంకులు ఈ సదుపాయాన్ని ఉచితంగానే కార్డుదారులకు అందిస్తున్నాయి. దీనివల్ల ఒకేసారి పెద్ద మొత్తంలో నగదును సమకూర్చుకునే భారం తప్పుతుంది. అయితే క్రెడిట్ కార్డు బిల్లులను ఈఎంఐల్లోకి మార్చుకునే ముందు కనిపించని చార్జీలు ఏమైనా ఉన్నాయా?, ప్రాసెసింగ్ ఫీజులుంటాయా? అన్నది జాగ్రత్తగా చూసుకోవడం మంచిది.

బిల్లింగ్ విధానంపై అవగాహన

క్రెడిట్ కార్డు వినియోగదారులు తప్పక తమ క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ సైకిల్‌ను తెలుసుకోవాలి. బ్యాంకులు క్రెడిట్-ఫ్రీ పీరియడ్‌ను కల్పిస్తాయి. ఇందులో బకాయిల చెల్లింపునకు 30 రోజుల స్టేట్‌మెంట్ సైకిల్, దానిపై 15 రోజుల గ్రేస్ పీరియడ్ ఉంటాయి. ప్రతి నెలా బిల్లింగ్ సైకిల్ ఏ తేదీన మొదలవుతుందో చూసుకోవాలి. ఆ తేదీ తర్వాత కొంటే మనకు పేమెంట్‌కు ఎక్కువ సమయం ఉంటుంది. ఉదాహరణకు మీ క్రెడిట్ కార్డు బిల్లు డ్యూ డేట్ ఆగస్టు 4న ఉన్నది. ఆ బిల్లు స్టేట్‌మెంట్ జూలై 18న వచ్చింది. అయితే జూలై 19న మీరు మీ క్రెడిట్ కార్డు ద్వారా ఓ వస్తువును కొన్నారు. అప్పుడు అది తర్వాతి బిల్లు స్టేట్‌మెంట్‌లో ఉంటుంది. దాన్నిబట్టి సెప్టెంబర్ 4వరకు మీరు దాని చెల్లింపునకు వ్యవధి ఉంటుందన్నమాట. ఒకవేళ జూలై 17న కొంటే ఆగస్టు 4కల్లా చెల్లించాల్సిందే. రెండ్రోజులు ఆగి కొనడం వల్ల ఇంత లాభం ఉంటుంది. సమయం ఎక్కువగా ఉండటం వల్ల నగదు సర్దుబాటుకు వీలుంటుంది.

పర్సనల్ లోన్

క్రెడిట్ కార్డు బకాయిలపై పడే వడ్డీ రేటు కన్నా.. వ్యక్తిగత రుణాలపై పడే వడ్డీ రేటు తక్కువ. కాబట్టి ఎక్కువగా ఉన్న క్రెడిట్ కార్డు బిల్లులను చెల్లించేందుకు పర్సనల్ లోన్ల సహాయం తీసుకోండి. మీ క్రెడిట్ స్కోర్ బాగుంటే వడ్డీ రేటు ఇంకా తగ్గుతుంది. అలాగే మినిమం కంటే ఎక్కువగా క్రెడిట్ కార్డు బిల్లులను చెల్లిస్తే మంచిది. అధిక వడ్డీ బకాయిలను ముందుగా చెల్లించాలి. తక్కువ మొత్తాలను తీర్చడానికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. అంతకన్నా ముందు అనవసరపు కొనుగోళ్లను తగ్గిస్తే బిల్లుల భారం తగ్గుతుంది.

రిటైర్మెంట్ ప్లానింగ్ ఇలా..

ద్రవ్యోల్బణం ప్రభావాన్ని మరువద్దు

రిటైర్మెంట్ కోసం పెట్టుబడులు పెడుతున్నప్పుడు ద్రవ్యోల్బణం ప్రభావాన్ని పరిశీలించడం చాలాచాలా ముఖ్యం. భవిష్యత్తులో ఆయా వస్తూత్పత్తులు, సేవల ధరల్లో చోటుచేసుకునే పెరుగుదలనే ఈ ద్రవ్యోల్బణం సూచిస్తుంది. ఒకవేళ దీన్ని పరిగణనలోకి తీసుకోకుండా రిటైర్మెంట్ పెట్టుబడులు పెట్టినట్లైతే ఆ వచ్చే సొమ్ము పెరిగిన ధరలకే పోతుంది తప్ప.. మీ అవసరాలకు మాత్రం చాలదు. దీనివల్ల మీ పదవీ విరమణ అనంతరం జీవితం కూడా ఆశించిన స్థాయిలో ఆనందంగా ఉండదు. అందుకే ఇప్పటి ద్రవ్యోల్బణం స్థాయి, అప్పటి ద్రవ్యోల్బణం లెక్కల్ని అంచనా వేసి, దానికి తగ్గట్టుగానే పెట్టుబడులకు వెళ్తే లాభదాయకం.

పొదుపుపై ధరల దెబ్బ

రిటైర్మెంట్ సేవింగ్స్‌పై ద్రవ్యోల్బణం ప్రభావం నిజంగా చెప్పాలంటే చాలా ఎక్కువే. ఎంతోమంది వృద్ధులు వారి పెన్షన్, రిటైర్మెంట్ ఫండ్స్‌పైనే ఆధారపడి జీవిస్తూంటారు. అయితే పెరిగే ధరలు వారి రిటైర్మెంట్ సేవింగ్స్ వాస్తవ విలువ క్షీణతకు దారితీస్తాయి. దేశంలో ద్రవ్యోల్బణం హెచ్చుతగ్గులు.. సాధారణ వ్యక్తులు, వేతన జీవులనే అధికంగా ప్రభావితం చేస్తుంటాయి. పదవీ విరమణ అనంతరం పెన్షన్ ఆదాయంపై జీవించేవారికీ ద్రవ్యోల్బణం కష్టాలు తప్పవు. అందువల్ల కాబట్టి ముందుగానే ద్రవ్యోల్బణం అంచనాలతో పెట్టుబడులకు దిగితే ఆ ఇబ్బందులను వృద్ధాప్యంలో అధిగమించవచ్చు. లేకపోతే చాలీచాలని ఆదాయంతో సమస్యల్ని ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది.

ఇదీ సంగతి..

రిటైర్మెంట్ సేవింగ్స్‌ను ద్రవ్యోల్బణం ఏవిధంగా ప్రభావితం చేస్తుందో చూద్దాం. ఉదాహరణకు.. నేడు మీ ఖర్చులు రూ.5,000 లుగా ఉన్నాయి. అయితే 6 శాతం ద్రవ్యోల్బణం ప్రభావంతో భవిష్యత్తులో ఈ ఖర్చు రూ.5,300లకు పెరిగిందనుకుంటే, వచ్చే 30 ఏండ్లలో.. అది దాదాపు రూ.28,700లను తాకగలదు. దీన్నిబట్టి ఒక్కసారి ఆలోచించండి.. మీరు ఈరోజు బాగానే పొదుపు చేస్తున్నామనుకుంటున్న మొత్తాలు, అప్పటికి ఎంతమేరకు మీ ఖర్చుల్ని భరించగలవోనని.

అధిక నిధి ఎలా?

ద్రవ్యోల్బణం ప్రభావం నుంచి మీ రిటైర్మెంట్ ఫండ్స్ రక్షణకు ఈ విధంగా ప్రయత్నించవచ్చని కొందరు నిపుణులు సలహా ఇస్తున్నారు. వాటి ప్రకారం..

ఈక్విటీల్లో పెట్టుబడులు

ద్రవ్యోల్బణాన్ని మించి ఆకర్షణీయ రాబడులను అందుకోవాలంటే.. స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులను పరిశీలించడం ఉత్తమం. దీర్ఘకాలంలో పెద్ద ఎత్తున ఆదాయం లేదా లాభాలను పొందాలంటే ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ సరిఅని చెప్పవచ్చు. నిజానికి స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. అయితే షార్ట్-టర్మ్ ఇన్వెస్టర్లకే ఈ రిస్క్ ఉంటుందని కూడా గుర్తుంచుకోవాలి. రోజూ చూస్తున్న ఒడిదొడుకులు వీరినే ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. లాంగ్-టర్మ్ ఇన్వెస్టర్లకు ఇది తక్కువే. అందుకే స్వల్పకాల లక్ష్యాలతో ఈక్విటీల్లో పెట్టుబడులకు దిగవద్దు. అందుకు భిన్నంగా ముందుకెళ్తే.. ద్రవ్యోల్బణాన్ని మేనేజ్ చేసే ఆకర్షణీయ రిటర్న్స్‌ను సొంతం చేసుకోవచ్చు. ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకున్నట్లైతే మరింతగా సత్ఫలితాలుంటాయి.

పెట్టుబడుల వర్గీకరణ

పెట్టుబడుల వర్గీకరణ వాటికున్న రిస్కుల్ని తగ్గించగలదు. అందుకే మీ పోర్ట్‌ఫోలియోలో రకరకాల పెట్టుబడి సాధనాలను చేర్చుకోండి. నిపుణుల సూచనల ప్రకారం.. స్టాక్స్‌లో 30 శాతం, బాండ్లలో 30 శాతం, రియల్ ఎస్టేట్‌లో 30 శాతం, నగదు-బంగారంపై మిగతా 10 శాతం పెట్టుబడులు పెడితే లాభదాయకంగా ఉంటుంది. ఇలా చేస్తే ఆయా రంగాల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించవచ్చు. ఒక ట్రెండు రంగాల్లో నష్టాలు వాటిల్లినా.. మిగతా రంగాల్లోని లాభాలతో వాటిని భర్తీ చేసుకోవచ్చు. ముఖ్యంగా అధిక ద్రవ్యోల్బణం ఉన్నప్పుడు ఈ పెట్టుబడులు కలిసొస్తాయి. అందుకే ఒకే రంగంపై దృష్టి పెడుతూ అందులోనే మొత్తం సొమ్మును పెట్టుబడిగా పెడితే పెద్దగా వృద్ధికి ఆస్కారం ఉండదు. పైగా సదరు రంగం కుదేలైతే మనమూ మునిగిపోతాం.

ఫ్లోటింగ్-రేట్ బాండ్లు, ఫండ్లు

ద్రవ్యోల్బణం అధికంగా ఉన్నప్పుడు స్వల్పకాలంలో మంచి రాబడులను అందుకోవడానికి ఈ ఫండ్లు చక్కగా దోహదం చేయగలవు. సాధారణంగా ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంటే, వడ్డీరేట్లూ ఎక్కువగానే ఉంటాయి. ధరల్ని అదుపు చేయడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) రెపోరేటును పెంచేస్తుంది. దీనివల్ల బ్యాంకుల రుణాలపై వడ్డీరేట్లూ పెరుగుతాయి. ఈ నేపథ్యంలోనే ఫ్లోటింగ్-రేట్ బాండ్లు, ఫండ్లలో ఇన్వెస్ట్‌మెంట్లు లాభదాయకం. కాబట్టి ద్రవ్యోల్బణం ఎక్కువగా నమోదవుతున్నప్పుడు ఈ ఫండ్లలో ఇన్వెస్ట్‌